మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 25.5.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 350 || వెల (Price) రూ.8.00

త్రయోదశి

ఆదివారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-44. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి పగలు 3-51 వరకు. నక్షత్రం: అశ్విని ఉదయం 11-06 వరకు. వర్జ్యం: ఉదయం 7-37 నుంచి ఉదయం 9-02 వరకు, పునర్ వర్జ్యం రాత్రి 7-39 నుంచి రాత్రి 9-04 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-05 నుంచి సాయంత్రం 6-43 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-59 నుంచి సాయంత్రం 5-51 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 4-09 నుంచి తెల్లవారుజామున 5-34 వరకు. రోహిణీ కార్తె ప్రారంభం.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

## కేరళను తాకిన నైరుతి

- ఎనిమిది రోజుల ముందుగానే ప్రవేశం
- 2009 తర్వాత దేశంలో ఇదే మొదటిసారి
- 25 ఏండ్లల్లో రెండోసారి వేగంగా రాక
- వెల్లడించిన భారత వాతావరణశాఖ
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు

› 5



## గిన్నిస్‌బుక్‌లో ఎల్ఐసీ

24 గంటల్లో 5.88 లక్షల పాలసీల విక్రయంతో రికార్డు

› 8




# మిస్ ఇంగ్లండ్‌తో మిస్ బిహేవ్!





**ప్రపంచ సుందరి పోటీల నుంచి వైదొలగిన మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ**

- 72 ఏండ్ల మిస్ వరల్డ్ చరిత్రలో ఇంగ్లండ్ పోటీదారు తప్పుకోవడం ఇదే తొలిసారి
- నిర్వాహకులు తమను ఎగ్జిబిషన్‌లోని గ్లామర్ బొమ్మగా చూశారని ఆవేదన
- మధ్యవయస్కులైన మగవాళ్ల మధ్య అందర్నీ పరేడ్ చేయించారంటూ ధ్వజం
- డబ్బు ఉన్న వారిని సంతోష పెట్టే వస్తువులుగా తమను చూశారని మండిపాటు
- నిర్వాహకుల తీరుతో 'తాను వేశ్యనా ఏంటి?' అనే భావన కలిగిందని భావోద్వేగం
- యూకే పత్రిక 'ది సన్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వాపోయిన సుందరీమణి
- నిర్వాహకుల తీరుతో కొన్ని రోజులు నిద్రపట్టలేదు: 'నమస్తే తెలంగాణ'తో మ్యాగీ
- మ్యాగీ ఆరోపణలు నిరాధారం, అసంబద్ధం: మిస్ వరల్డ్ సంస్థ సీఈవో జూలీ మోర్లే
- అందాల పోటీలతో హైదరాబాద్, తెలంగాణ ప్రతిష్ఠ అభాసుపాలైంది: విశ్లేషకులు


THE SUN
FREDDIE MERCURY'S 'SECRET DAUGHTER'
PICTURE EXCLUSIVE Noel hits the bottle
1ST BRIT TO QUIT BEAUTY CONTEST
'EXPLOITED' MISS ENGLAND FLEES MISS WORLD
Milla: Finalists 'farmed out' to please rich men

యూకే పత్రిక 'ది సన్' ముఖచిత్రంపై మిస్ ఇంగ్లండ్ మ్యాగీపై వచ్చిన కథనం

> “ నేనేమైనా వేశ్యనా?

ముందు ఇవన్నీ నేను నమ్మలేకపోయా. కానీ జరుగుతున్న పరిణామాలతో షాక్‌కు గురయ్యా. ఇవన్నీ నాకు తప్పుగా అనిపించాయి. ధనవంతులను అలరించేందుకు నేను ఇక్కడికి రాలేదనిపించింది. మిస్ వరల్డ్ పోటీలు విలువలతో ఉంటాయని భావించి వచ్చా. అయితే ఇక్కడ అలా లేదు. గతంలో జరిగినట్టే ఇంకా కొనసాగుతున్నది. మొత్తంగా నిర్వాహకుల తీరుతో 'నేనేమైనా వేశ్యనా' ఏంటి? అనే భావన కలిగింది.

- ప్రఖ్యాత 'ది సన్' పత్రికతో మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ

› 3



తెలంగాణభవన్‌లో శనివారం మీడియాతో మాట్లాడుతున్న కేటీఆర్, చిత్రంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత

# రేవంత్.. దిగిపో!

## నైతికత ఉంటే రాజీనామా చెయ్: కేటీఆర్

### నేషనల్ హెరాల్డ్ కేసు చార్జిషీట్‌లో సీఎం పేరు ఉండటం తెలంగాణకే అవమానకరం

- నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే రేవంత్ తప్పుకోవాలి లేదా అధిష్ఠానం తప్పించాలి
- హౌసింగ్ స్కామ్‌లో ఉన్న యడ్యూరప్పను దిగిపొమ్మని ఆ రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ డిమాండ్ చేశారు
- ఎన్ని తప్పులు చేసినా రేవంత్‌కు బుద్ధి వస్తలేదు
- నాడు ఓటుకు నోటు.. నేడు సీటుకు రూట్ కేసు
- రేవంత్ మూటల ముఖ్యమంత్రి.. మాటిమాటికీ ఢిల్లీకి ఎందుకు వెళ్తున్నరో ఇప్పుడు అర్థమైంది
- బీఆర్ఎస్‌పై నిందలు.. బిల్డర్లతో దందాలు, ఢిల్లీ బాసులకు చందాలు.. ఇదీ రేవంత్ తీరు

> “ గతంలో కర్ణాటక ముఖ్యమంత్రిగా యడ్యూరప్ప ఉన్నారు. హౌసింగ్ స్కామ్‌లో ఆయన ఉన్నట్టు వార్తలు రావడంతో నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే రాజీనామా చేయాలని కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పట్లో డిమాండ్ చేశారు. ఇవాళ మేము అడుగుతున్నది కూడా ఇదే. నిజాయితీ, నైతికత ఉంటే వెంటనే రేవంత్‌రెడ్డి స్వచ్ఛందంగా ముఖ్యమంత్రి పదవినుంచి తప్పుకోవాలి.
>
> -కేటీఆర్

హైదరాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ): నేషనల్ హెరాల్డ్ కేసు చార్జిషీట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరు ఉండటం తెలంగాణకే అవమానకరమని, వెంటనే సీఎం పదవికి ఆయన రాజీనామా చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. గతంలో కర్ణాటక ముఖ్యమంత్రి యడ్యూరప్ప హౌసింగ్ స్కామ్‌లో ఉన్నట్టు వార్తలు రావడంతో నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే రాజీనామా చేయాలని ఆ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అప్పట్లో డిమాండ్ చేశారని గుర్తుచేశారు. నిజాయితీ, › 2వ పేజీలో

### తెలంగాణకు పట్టిన దయ్యం రేవంత్‌రెడ్డి!

- రాష్ట్రానికి పట్టిన శని కాంగ్రెస్.. దానిని వదిలించడమే మా టార్గెట్
- ప్రజాస్వామిక స్ఫూర్తి ఉన్న మా పార్టీలో అధ్యక్షుడికి సూచనలివ్వొచ్చు
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే తారకరామారావు

› 2

# మిగులు ముసుగు.. నికర దోపిడీ!

- వరదజలాల ఆధారంగా బనకచర్ల చేపడతామంటున్న చంద్రబాబు
- సముద్రంలో కలిసే నీటి పరిమాణంపై శాస్త్రీయతకు చోటెక్కడ?
- ఇప్పటిదాకా నికరజలాల ఆధారిత ప్రాజెక్టులకే కేంద్రం అనుమతులు
- గోదావరిలో ఎగువ రాష్ట్రాల హక్కుల్ని హరిస్తున్న కేంద్రం-ఏపీ సర్కారు
- కావేరి అనుసంధానం కోసం అంతర్జాతీయ జల ప్రమాణాలకు పాతర
- పోతిరెడ్డిపాడులోనూ జలాలపై హక్కు కోరబోమన్న నాటి సీఎం వైఎస్
- ఇప్పుడు గిరిగీసి ఏటా 200 టీఎంసీలు వాడుకుంటున్న ఆంధ్రప్రదేశ్
- తెలంగాణకు చారిత్రక అన్యాయంపై కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర
- కృష్ణాలో వాటా తేల్చి బనకచర్లకు అనుమతివ్వాలి: రిటైర్డ్ ఇంజినీర్లు



**తెలంగాణను ఎండబెట్టి.. గోదారి కొల్లగొట్టి! 5**

మబ్బుల్ని చూసి కుండలోని నీళ్లు ఒలకబోసుకుంటారా?! అవును, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అదే చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, పెన్నా బేసిన్లలో గోదావరి జలాలను పారించి, తద్వారా తన ప్రయోజనాల్ని కూడా నెరవేర్చుకునేందుకు తెలంగాణకు హక్కుభుక్తంగా దక్కిన కుండలోని నీళ్లను ఒలకబోసేందుకు సిద్ధపడుతున్నది. తమిళనాడుకు గోదావరి జలాల్ని తన్నుకుపోయేందుకు చంద్రబాబుతో కలిసి ఎగువన తెలంగాణను ఎండబెట్టేందుకు కుయుక్తులు పన్నుతున్నది. చివరకు అంతర్జాతీయ జల ప్రమాణాలకు సైతం పాతర వేయడంతో పాటు దేశ సాగునీటి చరిత్రలో ఎన్నడూలేని రీతిలో కొత్త జలనాటకానికి తెర లేపుతున్నది. సముద్రంలో కలిసే వృథా జలాలను బూచిగా చూపిస్తూ రూ. 80వేల కోట్ల బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడంతో పాటు నిధులకు సైతం ఎలాంటి అడ్డంకులు లేకుండా మార్గం సుగమం చేస్తున్నట్టు తెలుస్తున్నది.

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, మే 24 (నమస్తే తెలంగాణ): దేశవ్యాప్తంగా ఇప్పటిదాకా కేవలం నికరజలాల ఆధారంగా రూపొందించిన ప్రాజెక్టులకే కేంద్రం అనుమతులు ఇస్తున్నది. అదే శాస్త్రీయత. కానీ బనకచర్ల విషయంలో మాత్రం చంద్రబాబు సూత్రీకరిస్తున్న వృథాజలాల ఆధారంగా కేంద్రం ముందుకుపోవడంపై తెలంగాణ సాగునీటి రంగ నిపుణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా వందల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయి. అందులో 200 టీఎంసీలు వాడుకుంటానంటూ ఒక ట్రిబ్యునల్ తరహాలో చంద్రబాబు చెప్తున్న వృథా జలాలకు శాస్త్రీయత ఎక్కడిది? కేంద్రం దానిని ఎలా › 5వ పేజీలో

### ఎట్టకేలకు మేల్కొన్న కాంగ్రెస్ సర్కార్

- నమస్తే తెలంగాణ వరుస కథనాలతో సర్కారులో చలనం
- గోదావరిని కొల్లగొట్టే కుట్రలపై రివర్‌బోర్డులకు లేఖలు
- బనకచర్లను జీఆర్ఎంబీ అడ్డుకోవడంలేదన్న ఈఎన్సీ
- పోలవరంపై లిఫ్టులనూ నిలువరించాలని మరో లేఖ › 5
- కేఆర్ఎంబీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని ఆరోపణ

### మెట్రో రెండోదశకు అనుమతివ్వండి

- ఆ ప్రాజెక్టుకు కేంద్రం వాటా విడుదల చేయండి
- ఆర్ఆర్ఆర్‌కు 50% ఆర్థిక సాయం చేయండి
- రక్షణరంగ ప్రాజెక్టులకు మద్దతునివ్వండి › 6
- ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి వినతులు

# నీటి హక్కులను కాలరాస్తుంటే ఏం చేస్తున్నరు?



- ఏపీ కుట్రలను సీఎం, మంత్రులు అడ్డుకోరా?
- బనకచర్లకు ఎఫ్ఆర్‌బీఎం సడలింపు అన్యాయం
- కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ సర్కారు దుష్ప్రచారం
- కరప్షన్‌కు కేరాఫ్ కాంగ్రెస్.. మతిభ్రమించిన ఉత్తమ్
- బరాజ్‌లు వాడుకుంటూనే తెల్లఏనుగు అంటారా?
- అవగాహనలేకే సీఎం, మంత్రి అడ్డగోలు మాటలు
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

హైదరాబాద్ మే 24 (నమస్తే తెలంగాణ): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ గోదావరి జలాలను ఎత్తుకుపోయేందుకు కుట్రలు చేస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఏం చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ.80 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన బనకచర్లకు కేంద్రం 50% నిధులు సమకూర్చడం, మిగిలిన 50% నిధులకు ఎఫ్ఆర్‌బీఎం పరిధికి మించి రుణ సమీకరణకు ఏపీకి అనుమతులిచ్చి సహకరించడం అన్యాయమని పేర్కొన్నారు. నాటి సమైక్య పాలకులు పోతిరెడ్డిపాడుతో కృష్ణా జలాల అక్రమ తరలింపునకు ప్రణాళికలు వేస్తే, నేటి కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీకి మార్గం సుగమం చేస్తున్నారని విమర్శించారు. విభజన చట్టం ప్రకారం గోదావరి, కృష్ణా నదులపై కొత్త ప్రాజెక్టులు నిర్మించాలనుకుంటే రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుల అనుమతి అవసరమని శనివారం ఎక్స్ వేదికగా › 5వ పేజీలో




## విద్యాశాఖలో ఎన్జీవోల రాజ్యం

- వారు చెప్పిందే వేదం.. పాఠశాల విద్యాశాఖలో పెరిగిన జోక్యం
- ఉన్నతాధికారుల తీరుతో తలలు పట్టుకుంటున్న అధికారులు

› 5

## దళితుల నిర్బంధం

- హైదరాబాద్‌కు వెళ్లకుండా దళితబంధు సాధన కమిటీ నాయకుల ముందస్తు అరెస్ట్
- మొదట రూ.5 లక్షల నిధులు విడుదల చేయాలి
- హుజూరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి

› 11



## తెల్లవారుజామునే రైతుల అరెస్టు

› 11

- ఉమామహేశ్వర ప్రాజెక్టు వద్దన్న 15 మందిపై పోలీస్ నిర్బంధం
- బల్మూరులో నాలుగు గ్రామాల భూనిర్వాసితుల రాస్తారోకో
- వారి విడుదలకు ఆందోళన.. 3 గంటల ఆలస్యంగా సదస్సు
- డిమాండ్లకు స్పందన లేకపోవడంతో రోడ్డుపై కూర్చొని నిరసన